చక్కట్ల దండ

మహాకవి
దాసు శ్రీరాములు

ప్రకాశకులు:
మహాకవి దాసు శ్రీరాములు స్మారక సమితి
3_4_885/A బర్కత్‌పురా, హైదరాబాద్

చక్కట్లదండ

మహాకవి దాసు శ్రీరాములు

ప్రకాశకులు :
మహాకవి దాసు శ్రీరాములు స్మారక సమితి
వాణీ సదనము, 3-4-885/A, బర్కత్‌పురా
హైదరాబాద్-27

ప్రథమ ముద్రణ 1930
ద్వితీయ ముద్రణ 1984
500 ప్రతులు

సర్వస్వామ్య సంకలితము

వెల రు. 7-00

ముద్రణ :
వాణీ ప్రెస్
విజయవాడ-2

కృతజ్ఞతలు :

—o—

గ్రంథమునందు ముద్రణా స్ఖాలిత్యము లేదవకుండుటకు ఋజు పత్రము (ప్రూఫు)ల సరిదిద్దిన 'గాన కళాప్రపూర్ణ' సంగీత సాహిత్య కళానిధి శ్రీమాన్ యన్. సి హెచ్. కృష్ణమా చార్యులవారికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు.

మా యందత్యభిమానముతో ఈ గ్రంథమునకు పీఠిక వ్రాసి యిచ్చిన డాక్టర్ చిలుకూరి సుబ్రహ్మణ్యశాస్త్రి, రీడర్ & హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ ఆఫ్ తెలుగు, ఆంధ్ర యూనివర్సిటి, వాల్తేరు, గారికి మా ప్రత్యేక కృతజ్ఞతా శతశతములు.

విజయవాడ
1—9—1984

దాసు పద్మనాభరావు
అధ్యక్షుడు
మహాకవి దాసు శ్రీరాములు స్మారక సమితి

'మహాకవి'

దాసు శ్రీరామామాత్యులు.



'మహాకవి.'

దాసు శ్రీరామ పండితులు.

పీఠిక

— డాక్టర్ చిలుకూరి సుబ్రహ్మణ్యశాస్త్రి

తెలుగులో వ్రాయాలి, అచ్చ తెలుగులోనే వ్రాయాలి అనే కోరికా పూనికా మధ్య మధ్య కొందరికి కలిగింది. అటువంటి రచనలవల్ల రచయిత పూనిక నెరవేరుతుంది. పాఠకులకు భాషా పరిజ్ఞానమూ కలుగుతుంది. కాని దానివల్ల చాలా కృతకమైన భాష ఏర్పడుతుంది కూడా. పుడమిదయ్యము, బొమ్మ గ్రుడ్డు, కతలిమొల, నూలుచేడియ కనినపడుచు, మంచిమెడ, యెకిమీడు మొదలైన పదాలకీ, ఈ పూనికకీ పేగు సంబంధం ఉంది. ఆయాపదాలు ఆయా కావ్యాలకు ముందూ లేవు; తర్వాత వాడుకలోకి రాలేదు; అవి ఆయా కవుల కిట్టింపు ధోరణికీ, అతుకుల బుద్ధికీ పరిమితమయిపోయాయి; లోకానికి క్షేమం.

దాదాపు నూరేండ్ల క్రిందట అచ్చ తెలుగులో ఈ 'చక్కట్ల దండ' వెలసింది. లౌకిక నీతి మాలిక అన్న సంస్కృత సమాసానికి తెలుగులో ఏర్పడిన అతుకుల బొంత పేరు చక్కట్ల దండ. అయితే ఒక్కపేరులో తప్ప, సామాన్య పాఠకులకు సులభంగా అర్థంకాని పదాలు ఇందులో లేనట్లే; సంతోషం.

దాసువారు సంస్కృత సమాలను ఈ శతకంలో వాడలేదు. ఇది అచ్చ తెలుగు కావ్యాల పద్ధతియే. అచ్చ తెలుగులో అదృశ్యమైనది సంస్కృత సమం మాత్రమే కాని ఆంగ్లమూ, ఉర్దూ చొరబడ్డాయి. అవి తెలుగులో ప్రవేశించి వాడుకలోకి వచ్చాయికదా అని కవిగారి వాదం. సంస్కృత పదాలూ ప్రవేశించినాయి కదా? మరి వాటికిలేని స్థానం ఉర్దూ, ఇంగ్లీషులకు ఎల్లా దక్కింది?

దీనికి చారిత్రక కారణం వెదకాలి. తెలుగులో అచ్చ తెలుగు కావ్యాలు పుట్టేనాటికి సంస్కృత సమాలే ఎక్కువగా ప్రవేశించాయి. కనుక అచ్చ తెలుగు అనగానే సంస్కృత పదాలను పరిహరించవలసివచ్చింది. అచ్చ అంటే, 'సంస్కృత సమేతరంబయిన భాష' అని లక్షణ వేత్తలు నిర్ణయించారు. దాసువారు ఈ సంప్రదాయాన్నే కొనసాగించారు. కాని అచ్చ తెలుగుమీద, వల్లమాలిన వ్యామోహం లేకపోవడంవల్ల, దైనందిన వ్యవహారంలోని విదేశీ భాషాపదాలను వీరు వాడినారు. అస్తు.

నీతి పద్యాల్లో సుమతీశతకం మకుటాయమానమైనది; వేమన పద్యాలు అత్యంత సుందరాలు. అయితే సామాజిక పరిస్థితులనుబట్టి అనేక నీతి పద్యాల శతకాలూ (విశేషించి సీసపద్య శతకాలు) సంపుటులూ వెలువడ్డాయి. చక్కట్లదండ ఒక చక్కని పద్య శతకం. (తెలుగు శతకాలు సర్వసాధారణంగా అష్టోత్తర శత సంఖ్యా విస్తృతం. చక్కట్లదండ శతమాన పరిమితం.)

దాసు శ్రీరాములుగారు బహుముఖ ప్రజ్ఞాశాలి; ప్రతిభా వ్యుత్పత్తులు సమపాళ్లలో రంగరించుకొన్న కవి, గొప్ప ధారాశుద్ధిగలిగిన రచయిత. న్యాయవాదిగా, సంఘ సంస్కర్తగా, జ్యోతిశ్శాస్త్రవేత్తగా ప్రసిద్ధులు. వారి లేఖిని నుంచి వెలువడిన ఈ శతకమ్ము దండక - క్రీ. శ. 1894 వ సంవత్సరం ఆగష్టు నెలలో పూర్తి అయినదని కవి యిల్లా అంటున్నారు.

జయ సంవత్సరం (గెలుపు సాలున) వర్షర్తువునందు (వానకారు) శ్రావణ మాసంలో (మింటి వెలయుందు) కృష్ణపక్షంలో (వన్నెతగ్గెడినాళ్ల) పంచమినాడు (పదగ కాల్పొద్దు రోజు) అశ్వనీ నక్షత్రమందు (జేజేల వెజ్జులు) వృశ్చికలగ్నంలో (చెలగిన తేలు) అనగా అపరాహ్ణం ౬-00 గంటలకు ఇది పూర్తి అయింది. (వృశ్చిక రాశియని పొరపాటున పడిఉండవచ్చును.)

కవిగారు చక్కని ధారాశుద్ధిగలిగిన రచయిత అన్నాం. క్రింది పాదాల్లో అది ప్రస్ఫుటం.

1. కురియుక కురియుక కురిసెనా మొయివారి
   మొదవాన పొలమెల్ల మొద్దుకన్ను
   కాయుక కాయుక కాచెనా తరుంబూచి
   గున్నమామిడి కొమ్మ కోటివేలు... ....

2. పొరుగు వారికి మేలు పొందరాదందువా
   ఇరుగువారికి నీవ పొరుగువాఁడు
   ఇరుగు వారికి మేలు పొందరాదందువా
   పొరుగు వారికి నీవ ఇరుగువాఁడు

3. నెలఁదప్పి నంతనే నినువు పుట్టంగఁ బోదు
   నిండఁ దొమ్మిది నెల లుండవలయు
   వరినాటి నంతనే పండ్లురావు పంట
   కళ్లాల దనుకనుఁ గాయవలయు ...

కవిగారు హాస్యప్రియులు : ఉదాహరణకు

1. పదినెంబు పట్టిన పాదుషా మీఁగడ
   చీదునా చీమిడిఁ జీదుఁగాక ...

2. వేదు రెత్తినకుక్క వేఁటకై కొనిపోవ
కట్టి పెంచిన వాని కాలుఁ గఱచు ......

3. తేలుకుట్టినవాని మేలైన పల్లకి
మీఁద నెక్కించిన బాధ లేదె....
రంధ్రాన్వేషణ తత్పరులను హాస్యధోరణిలోనే ఝండలిస్తూ-

1. సానితో నిచ్చ ముచ్చటలాడు విటగాఁడు
గుడిసెవేటును కూడు కోడెఁదూడు,
గొడ్డునంజుడు కొనిపోయెడి గొడారి
పనికిమాలిన దెత్తుపాకిఁ దిట్టు,
తగునంచు గంజాయి దమ్ముఁగొట్టు పిసాసి
కల్లుఁద్రావెడి దోపకారి వెంచు
ఏటేటి దెవసాల కేఁగు బాపఁడు పాడి
దాల్చు బాపని నెగతాళి సేయు ...

అని వ్రాశారు.

ఒరుపు చేటగు అరువు సొమ్ము అనర్థకాలని, హేళన చేసారు కవిగారు, క్రింది ధోరణిలో వ్రాశారు.

1. వేసాల పేడికి మీసా లమర్చిన
మగాతి బిగియు పట్టి మొత్తుకొనును....
గమిడి బట్టెకు గుడ్డగండోల్గట్టిన
చీదరించుక పట్టి చించివైచు....

2. గుజ్జంబు డెక్కను గోసి రెండొనరింపఁ
బుజ్జెపైఁ గొమ్ములు పుట్టఁబోవు
కంద మ్రోకను దలక్రిందుగాఁ బ్రాతిన
కాడమీఁదనుఁ గాయగాయఁబోదు....

కవిగారికి కొన్ని మోజులున్నాయి, చూడండి.

1. విక్టోరియారాణి వెలసి యేలుటంబట్టి
    యిండియా పొగడిక యెక్కువాయెం
బండ్లతోటలు దొడ్డపైరులం బట్టి
    మద్రాసు ప్రెసిడెన్సి మంచిదాయె
తియ్యంజక్కెరవంటి తెలుంగునుబట్టి గో
    దావరి డిస్ట్రిక్టు తీవింగాంచె
మేలైన పని తివాచీల నేతనుబట్టి
    యేలూరు పెద్ద పేరెక్కెనాయె....

2. గెలుపిండియానాడ ! గెలుపింగ్లీషు మాట !
    గెలుపు వేలుపుంబాస ! గెలుపు తెలుంగ !
గెలుపు స్టీమరులార ! గెలుపు రైల్రోడ్లార !
    గెలుపు హైస్కూళ్లార ! గెలుపు సైన్సు !
గెలుపు కాలువలార ! గెలుపు సోద్దెపు టాన
    కట్టలారా ! టెలిగ్రాపులారా !
గెలుపు డార్విన్ థీరీ ! గెలుపు థియోసఫీ !
    గెలుపు నేషనలు కాంగ్రెస్సు నీకు !
గెలుపు విక్టోరియారాణి ! గెలుపు గెలుపు
గెలుపు గెలుపని పలుకుటె గెలుపు మనకు ...

ఇల్లా చూపించుకొంటూపోతే, పుస్తకమంతా ఉదాహరించాలి; ప్రతి పద్యంలోనూ, ప్రతిపాదంలోనూ ఏదో ఒక విశేషం ఉంటోంది మరి !

మరి సెలవు.

పీఠిక

ఈ చిన్నపుస్తకము పేరు "చక్కట్ల దండ" ఈపేరు అచ్చతెలుగు మాటలతో గూర్చబడినది. ఈ గ్రంథము సంస్కృతసమములు అనగా తత్సమపదములు చేరకుండ వ్రాయబడినది. కావున దీనిపేరు అట్లుగానెయుండుట యుక్తమని యేర్పరుపబడినది. చక్కట్లు = లౌకికనీతులు; దండ = మాలిక కావున "లౌకికనీతిమాలిక" యనునర్థమిచ్చుచున్నది. ఇది నూరు సీసపద్యములు కలదయి యున్నది. ప్రతిపద్యముయొక్కతుదను గీతచరణములు రెండుమాత్రము అన్నిపద్యములకు సమానము. అవి యేవనగా "అనిపలుకు దాసురాముడిట్లచ్చతెనుగు । కబ్బమందము నిండ జక్కట్లదండ।". ఈ గ్రంథమును సులభశైలిలో వ్రాయుటయేకాక లోకానుభవమువలన మనకు దెలియుచున్న వస్తువులు వాని గుణములు క్రియలు మాత్రమే దృష్టాంతములుగా గయికొనబడినవే కాని దేవతలు పిశాచములు రాక్షసులు స్వభావవిరుద్ధములై గ్రాంథికములయి కనుపట్టినవి దృష్టాంతములుగా జేకొనబడలేదు. కాని మొదటిపద్యమునందు దేవతాస్మరణము నుద్దేశించియు పదునొకండవ పద్యముయొక్క 1-3-4 పాదములయందు హిందూదేశవాసులు సుప్రసిద్ధముగా నెరిగియున్నట్టి దేవతలు పేర్కొనబడిరి.

"దకినీ"భాషలోనుండి తెలుగులో వాడుకగానుండు పదములును ప్రకృతదేశాధీశులగు నాంగ్లేయుల భాషలోని పదములును అచ్చటచ్చట సందర్భానుకూలముగా ప్రయోగింపబడినవి. వక్రగతులు ప్రక్రమభంగములును సాధ్యమయినవట్టు లేకుండునట్లు జాగరూకతతో వ్రాయబడినది ఇది జయసంవత్సర శ్రావణశుద్ధ ప్రతిపత్తునాడారంభింపబడి శ్రావణ బహుళ పంచమీ జయువాసరమునాటి రెండుజాముల పగలింట ముగింపబడినది. హూణశకము 1894 వ సంవత్సరము ఆగష్టునెలయగుచున్నది. మొదటిపద్యములో బ్రహ్మదేవునకు బెమ్మయని పలుకబడినది. గ్రాంధికమగు తద్భవము బమ్మయయినను బెమ్మయనివాడుట గ్రామ్యములయందు ప్రసిద్ధమయి యున్నందునను తద్భవములకు లోకప్రసిద్ధి ముఖ్యప్రమాణమయి యున్నందున్నను తద్విరుద్ధమగు శబ్దజ్ఞసమయము లేదుగావునను సందర్భమునందు శ్రావ్యముగా జూపట్టినందునను అట్లుప్రయోగింపబడియె. రేఫ, శకటరేఫల వైధర్మ్యము లేదనువారి మతమే చేకొనంబడియె. సందర్భానుకూలమగు క్రొత్తపోలికలు దొరకనిపట్టులమాత్రము పూర్వమునుండి ప్రసిద్ధిగావచ్చు పోలికలు పుచ్చుకొనబడియె. ఇవి గ్రంథమందంతటను పదివండ్రెండుండును.

సుజనులు దోషములనుబోవిడిచి గుణములున్నయెడల వానికిమాత్రము సంతసించి నన్నుంధన్యుంజేయగోరెద.

ఏలూరు.
21-8-1894

విధేయుడు,
దాసు శ్రీరాములు

శ్రీరస్తు

చక్కట్లదండ

యను

లౌకిక నీతిమాలిక

సీ॥ సిరికిఁబొమ్మిచ్చి మచ్చికసేయు నిచ్చలు। వెన్నుండు దావేల్పువేలుపయిన
మిన్నేటిచెలి నెత్తిమీద బెట్టుక మోచు। ముక్కంటి జేజేల ముదుకయయిన
పలుకువెలది నోటబట్టి ముచ్చటలాడు। బొమ్మ దాదేరగంటి పెద్దయయిన
కలువకంటులగద్దె గదలనీ కాడింతు। దెసరేఁడ్లు బాసవాల్దిట్టలయిన

గీ॥ కస్తి రానీక నిల్లాండ్ర గాచువారి। యింట సేమంబు దరుగక యుంట నిజము
అని పలుకు దాసురాముఁడి ట్లచ్చతెనుగు। కబ్బ మందమునిండఁ జక్కట్లదండ

సీ॥ బంగారుబొమ్మకు రంగు బూయగనేల। పేడబొమ్మకు బూయఁగూడుగాక
పాసెంబునకు సూరుఁ బద్దనంజగనేల। చోడంబలిని నంజ గూడుగాక
పెద్దమట్టికి గాలిబెట్టు బెట్టగనేల। మేడిమ్రోకకు బెట్టగూడుగాక
వెండిగిన్నెకు జింతపండు పుల్కా పేల। వాడ నిత్తడికిడ గూడుగాక

గీ॥ వాసిగలవారి కింకొక్క వాసితోడుపల దలంతికి నెపుడుఁగాఁ గలయుగాక
అనిపలుకు ॥ 2

సీ॥ కోతి దాఁజెట్టెక్కి కూసినంతనె క్రిందె। కొదమసింగము వాసి కొరతవడునె
అంజరాయని మెప్పరా మరుల్కొల్పిన। నిల్లాలి మరియాద చెల్లకున్నె
పుల్లేరు దానెంత పొరలివచ్చిన బెద్ద। కొల్లేటి కడుపు దాగొదవయగునె
ప్రాఁచితీగెలు చాల పయిబారి పెరిగిన। మద్దిమ్రానికి లావు కొద్దియగునె

గీ॥ క్రించుమానిసి తానెంత గింజుకొన్న మంచివాని పొగత్తలు మాన్పలేడు
అనిపలుకు॥ 3

సీ॥ కామ్మఁగత్తె యెఱుంగు గాక యెన్నటికైన । గొడ్డురా లెఱుఁగునా బిడ్డకుట్టు
గండుదేటి యెఱుంగుగాక యెన్నటికైన । చిఱుకప్ప యెఱుగునా విరులతావి
కలమానిసి యెఱుంగుగాక యెన్నటికైన । పట్టు పుర్వెఱుఁగునా బట్టసొంపు
కాపుబిడ్డ యెఱుంగుఁగాక యెన్నటికైన । పిడుకరుంగునె పాలతొడుకుపాడి
గీ॥ ఎరుక గలవా రెఱుంగుదు రెద్దియేని । యెరుకమాలినవారి కెట్లెరుకపడును
అనిపలుకు॥ 4

సీ॥ తాటిబెల్లము వెన్నతోటి గల్పినమాత్ర । పారుబంతులకు ఢేరమగునె
- గులకరాతికిఁ బైడి కుప్పె బెట్టిన మాత్ర । కాసులదండ మేల్బాప యగునె
చెట్టగాడ్దెకు జీను గట్టితీర్చినమాత్ర । రౌతెక్క ననిలో నరబ్బి యగునె
కారుదున్నకు గొల్పుఁ గట్టికట్టినమాత్ర । అంబారిగట్ల రాహుత్తి యగునె
గీ॥ కొంచెగానికి బొంకము ల్కార్పినంత । గొప్పవారలతో సరిగొల్పవశమె
అనిపలుకు॥ 5

సీ॥ ఊసిరికాయనుఁ దినె నూరఁబెట్టుదురుగా । కుల్లి పాయసుఁ బెట్టనొల్ల డొకడు
కమ్మనూనెనుఁ గచొ రమ్మిడి కాతురు । పేరామిదములోన బెట్టడొకడు
క్రొత్తచీరెల గెదగులు సేర్తు రేకాని గోచి పాంతలఁజేర్చ కోఁడొకఁడు
తగుతలాటము స్వారి దండె బెట్టుసుగాని । దంపనాగఁటికిడఁదలఁచఁడొకడు
గీ॥ మేటులగు వారికేగాక మేల్మిబొత్తు । కొలదివారికి రాదెంత కొట్టుకొన్న
అనివలుకు॥ 6

సీ॥ ముత్యాలసరిఫటి కుసలమ్మతలకేల । కలికిమిటారి వేనలికిగాక
అద్దాలకిటికి తాటాకు గుడ్సెకు నేల । బెడఁగైన రచ్చచావడికిఁగాక
బలుసీమకాలు పుప్పరి నెత్తివయినేల । మేడనేర్పరి మేనిమీఁదఁగాక
తాటిపట్టెకును ముకాళి జెక్కగనేల । గటితంపుఁ టేకు చెక్కలకెగాక
గీ॥ విలువమాలిన వానికి విలువలేల । విలువగల మేటిపలఁతుల కలరుఁగాక
అనివలుకు॥ 7

సీ॥ పడిసెంబు బట్టిన పాముపై మీఁగడ । చీమునా బీమిడిఁ జీకుగాక
జవరాలికిని యుబ్బ దవిలినా పన్నీరు । బుట్టునా చెమ్మట బుట్టుగాక
చెరుకుతోటకుఁ బుప్పి పెరిగెనా కులకండ । రాలునా మలుపిప్పి రాలుగాక
బూతపిల్లికి ముద్దుపుచ్చెనా జవ్వాది । కట్టునా చిడుబీము కట్టుగాక
గీ॥ పెట్టువానికి నైనను జెట్టువాకపి । చెటబుట్టుండుఁగాని మేల్పొయ చెన్న
అనివలుకు॥ 8

సీ|| కస్తూరి దాసరికాఁడ యెతక యెల్లెడఁ గ్రాకు| మంచినేలను మల్లె పెంచవలెయు
గుర్వ రాళ్ళూర కద్దులనంటుఁ బోలములు | గనికాటుపడి రవ గాంచవలెయు
పిల్లికూనలు కాపె యిల్లిల్లు గ్రుమ్మరు | పేమంది పులికూన వెదుకవలెయు
కొరమాలి నాలువల్ కొలఁకు లన్నిటనుండు| కళకు ముత్తెపు చిప్ప కదలి దొరకు
గీ|| కొంచెగాఁడ్రెల్ల తావుల గొదువపడరు| గొప్పవారుందు రరుదుగాఁ గొన్నియెడల
అనివలుకు|| ౯

సీ|| గుడిసెఁ గట్టిన లంజ కొడుకెంత ఆదివిన | తండ్రి పేరుమఁ జెప్ప దడివిరోనఁడె
సాహెబు మెడ రెండు జందెప్రోవులు వైవ సందెముక్కను వయిజాత్తయవడె
పిల్లకుక్కను దెచ్చి పల్లకిపై బెట్ట| ఆరతిచ్చిన దివ్వె లార్పబోదె
ఊబవానికి నొక్క యుద్దిదను ముడి బెట్ట|నగరు పెండిలినాడు నగవుగాదె
గీ|| తగనివానికి నొక దొడ్డతనముగూర్ప | నగడు పడుటయె కాని బోదలతిదనము
అనివలుకు|| 10

సీ|| ఆలి లోపలి యింట నడచిపెట్టంగానె | కూళగండడు రాచకొమరుడగునె
దుడ్డుగోలను బట్టి దున్నసెక్కంగానె| మాలండు పెతరుల వేలు పగునె
గొల్లగుడ్డలదోచి కొమ్మపై కూర్చున్న| కాటికెక్కలి తమ్మికంటి యగునె
తగవేదిగండని తలమీద నెక్కినగ| య్యాలి మిన్నేటి కన్నెయగునె
గీ|| చేతనయినట్టి యొకచెట్టచేత కేసి| చవుకమానిసి బలువకు సాటియగునె
అనివలుకు|| 11

సీ|| గొరియమందలగాచు గొల్లనమ్మిన కుక్క|వతికి గాచుకయుండు పదురు నక్క
యేటనీళ్ళకు నాసయిడు రాచయేనుగు| ముఱిగిన జలదారి కతుగు బంది
పెనిమిటిమాట చొప్పునబోవునిల్లాలు |కుంటరింద్రము గొల్వు తులువ లంజె
రాచకోటల మెప్పు రాగాచు జెగజెట్టి | సందు గొందుల రేయి జరుగు దొంగి
గీ|| మంచివారల నడవడుల్మంచిచోట | చెడ్డవారల నడవడుల్చెడ్డచోట
అనివలుకు|| 12

సీ|| గుఱ్ఱంబు డెక్కెను గోసి రెండొవరింవ| పుర్రెపై గొమ్ములు పుట్టబోవు
కందమోకను దల కిందుగా వ్రాతిన| కాడమీదను గాయ గాయబోదు
కొండ్రముచ్చుకు దోకగోసి| యింటనెపెంవ అమవెఱిన మాటలాడబోదు
పటికరాతిని సాతబట్టించి తెచ్చిన |నుక్కుబోగరు దెబ్బ కోర్వలేదు
గీ|| పుట్టుసారములయొట్టిల కట్టనిలచు |పెట్టుసారలు వారల చెట్టకొరకె
అనివలుకు|| 13

గీ॥ గడిమిఁ జూడక సాధుల నడఁచు వారి | గడిమి యెక్కువ గలవారలడఁచుచుంద్రు
అనిపలుకు॥ 23

సీ॥ గంతఁ దీసినసైన గంగిరెద్దు బోలాన | మెడ ద్రిప్పుడోలు చప్పుడులు విన్న
విసము విందినసైన బెను బాము బుస్సని | కాటందునెద్దేని గంటబడిన
ఆట నేర్చినసాని పీటపై గూర్చున్న | నడుగార్పు మద్దెల సడిని విన్న
వేట బోటీన కుక్క రాట గట్టినగాని | పఱవ జూచునుగాటి పందిగన్న
గీ॥ బాగుగా నొక్క దలవాటు పడిన పనిని | మఱవ డాపనిమానిన తఱులనయిన
అనిపలుకు॥ 24

సీ॥ ఓరుపింతయుఁలేక యుడుకు పీఁకయిమందులుచ్చాకు సాదుపల్కులు ములుకులు
పున్నెంబు గానక పొరుగు మిండలకేడ్చు | లమిడికి మగని చల్లాట తీట
బుద్ధిలే కాటల ప్రొద్దు బుచ్చెడు కుఱ్ఱ | బడవాకు పఱపడి వ్రాతకోత
చేటుపాటెరుగక చెఱలాడు బోకిరి | బే హోకు బెద్దల పేళ్ళుతేళ్ళు
గీ॥ దారి మంచిది కాని పింజారులకును | తిన్నదన మబ్బునది కలగన్నవితము
అనిపలుకు॥ 25

సీ॥ పెట్టిగొల్లల ప్రోల పీటె బాదిన బంబ | నాదు తోడను సాటి రాదటంద్రు
కాటి రెడ్లకు హోళిగలు బెట్ట జిట్టారి | కలయుట్లతో సరిగావటంద్రు
వెట్టిమాలకు సన్నబట్ట గప్పగ గిడ్డ | ముతక కంబడి కంటె మెతకయనును
ఒడ్డె యెడ్డెకు నత్తరుడిక లో నిచ్చిన | చేవనూనియు పాటిసేయదనును
గీ॥ కొంచెగా డెప్పుగొప్పను గొలవిసేయు, కొలదియగు దానిగొప్పగా దలచుచుండు
అనిపలుకు॥ 26

సీ॥ తగువులో న్యాయంబు దప్పకున్నే చాటు | లంచాల కాసించు అత్తుకోరు
పెండ్లాము బలువెతల్ పెట్టుకున్నే లంజె | మంచాల కాసించు మంకుబడవ
కాపు పేదరికంబు గనకిద్దవదే పుట్ట | కుంచాల కాసించు గుండగొయ్య
గేస్తు లోగిటిమేలు కీళ్ళారయునె తేర | కంచాల కాసించు గాలిగ్రుడ్డు
గీ॥ తగవు పున్నెంబు దలచునే తప్పు పనుల | కెప్పుడును దెప్పదప్పని మొప్పెకూ
అనిపలుకు॥ 27

సీ॥ తుమ్మెద జేరెనా కమ్మతావులనాను | చీడపురుగు చేరి చెరచు దమ్మి
చిట్టూద మొలచెనా చెలువు దప్పదు నేల | బిట్టల్లి మొలచి పోగొట్టు బైరు

చక్కెర గలసెనా మిక్కిలి చవిగొల్పు। చవుడు గలసి చేదు సలుపు నీటి
పచ్చకర్పము చౌఱకారెనా కాకొర్పు। గంధ్రయిసుము సొచ్చి కలచుగన్ను

గీ॥ మంచి పొత్తైన నెందేని మంచిగాంచు। చెడుగు దలపడి కొరగాని చెయ్యుసేయు
అనిపలుకు॥ 28

సీ॥ చీమ కానుపు ప్రొద్దు జెప్ప నేర్పు నెవండు। చామ కానుపు జెప్ప జాలు గాక
పిఱుజు కాల్బందంబు బెట్ట నేర్పునెవండు। కఱుజు కాళ్ళకు బెట్ట గలుగు గాక
నత్తచే గుగ్గిళ్ళు నమలించునెవ్వాడు। గిత్తచే నమలింప నెత్తుగాక
మేడి చెట్టున నుయ్యేలాడించునెవ్వాడు। తాడి చెట్టున నిల్పువాడు గాక

గీ॥ క్రించు వారలకెప్పుడు మించు వారి। చెలిమి గలుగదు మించు వారలకె కాన
అనిపలుకు॥ 29

సీ॥ అల్లారు ముద్దుగా నాడించు పసిబిడ్డ। మెడమీద గూర్చుండి యొడలు చెఱచు
నేయి ముద్దయు బెట్టి నెయ్యమిచ్చిన పిల్లి। ఉట్లపై కెగసి పాలొలుక బోయు
పంచదారను మేపి పలుకనేర్పిన చిల్క। ముద్దు బెట్టగబోవ మూతి గఱచు
కమ్మని గుగ్గిళ్ళు గంపనిండగ బెట్టి। గట్ల మేపెడి యెద్దు క్రర గొఱుకు

గీ॥ ఎరుక మాలిన వారల కెంత మేలు। గూరిచిన దాని దెలియంగ లేరుసుమ్ము
అనిపలుకు॥ 30

సీ॥ వేదురెత్తిన కుక్క వేటకై కొని పోవ। కట్టి పెంచిన వాని కాలు గఱచు
కుళ్ళు గుమ్మడికాయ కూరవండుకతిన। నింటివాని కడుపుమంట బుట్టు
తిట్టు బోతగునాలి దింద్రంబుగొని పోవ। కట్టుకొన్నాతని బెట్టు జెఱచు
కారు బారని సీతు కవులు దీసిన పంట। కాపు దీరువ దండుగలనె ముంచు

గీ॥ చెడ్డ సాదన గయికోలు చేసినటి। వాని కెప్పుడు బెడదలే వచ్చుచుండు
అనిపలుకు॥ 31

సీ॥ సరదారులకు లంజె బొరి దార్చు బేషరమ్। ధగిడీలు తదుదురే తగవుదీర్ప
కల్లుసారా మస్తుగా ద్రావునట్టి పుం। డాకోరు దొరయె బడా కచేరి
తెన్ను గానక గడ్డితిని పొడి దప్పుజ। టాకోరు సర్కారు నౌకరగునె
చేరు గొండల నొద్ద జేర్చి పాటించు జు। వ్వాకోరు మంచి హోదాకు దగునె

గీ॥ ప్రజల సేమంబు నరసిన పఋవులెల్ల। జబ్బువారల గొప్ప దర్జాల నిడరు
అనిపలుకు॥ 32

సీ॥ కొట్టిలేపిన కోడిగూసినమాత్రాన । నద్దమరేయెట్లు పొద్దుబొడుచు
బిడ్డలాటలకు గొబ్బిళ్ళిడ్డమాత్రవే । సవినెట్లువచ్చును సంకురాత్రి
చీకటింటను దివ్వెజేర్చినంతనె పట్ట । పగలింట నెట్లు జొప్పడును సందె
పెరటిలో చెట్లెల్ల పురుగుచే మోడైన । రహివానకారాకు రాలుపగునె

గీ॥ ఎద్దియెప్పుడు గాదగునద్దియవ్వ । డొదవు మనమెంత జేసిననొండుకాదు
అనిపలుకు॥ 33

సీ॥ పెద్దలందరుగూడి పెండ్లి సేయగబూన । జోగిసన్నాసికిజుట్టె మెరువు
మున్నీట దోటమ్ములుకట్ట సమకట్ట । వెదురుగుంజలు బొత గుదురె కరవు
మినపగారెలు వండగను బెట్టజిల్లికి । కేలులేనమ్మకు వ్రేలెకొదువ
సాతాని రామానుజయ్య జంగముసేయ । బిలువబోవంగొనె పేరెతవ్వు

గీ॥ క్రొత్తపని యొక్కటొనరింప గోరెదేని । క్రొత్తలోక మరికొన్నిటి గూర్పవలయు
అనిపలుకు॥ 34

సీ। ఇచ్చలేనల్లున కెంతయొద్దించిన । నీలకూరకు నువ్వు చాలదనును
ఈసుబట్టిన యత్తనేలాగు బొగడిన । ఎగతాళి మాటలకేమి యనును
తనివిదీరని గూళతలయెత్తు బోసిన । జుట్టుమిగిలెనేని కొట్టుకొనును
తగవు మాలిన మొప్పె దప్పుపై బెట్టిన । తప్పుజూచినవాని దన్నుమనును

గీ॥. తగినవారికి మేల్చేయ దగును గాని । తగనివారద్దిచేతురు తారుమారు
అనిపలుకు ॥ 35

సీ కల్లుద్రావిపాలన్న కల్లరీని బడాయి । కట్టకేమే యొక్కగడియలోన
పెరిగిన కడుపులో బిల్లయో బల్లయో । తెలియుకేమే రెండునెలలలోన
ఏటినీళ్ళుగదోచు నెండమావులజాడ । యగుపడదే నాల్గడుగులలోన
తెరద్రుగ్గిపెండ్లికూతురిమేని పొంకంబు । పట్టలేమే తలంబ్రాలకరిని '

గీ॥ మంచికానిది కొన్నాళ్ళు మరగియున్న । తుదకు నొక్కప్డు నిక్కంబు
దోచకున్నె
అనిపలుక ॥ 36

సీ॥ తరితప్పిపెట్టు విత్తనమెంతమంచిదై । నను బాగుపడునని నమ్మరాదు
ముదుసలి కట్టుకొన్నది పైడిబొమ్మయై । ననువలపిడునని నమ్మరాదు
పడుచుసన్నాసెంత వడిగలనేర్పరై । నను బాళిబడదని నమ్మరాదు
కడుపూప యెంతటి కావుదీర్చినదియై । నను దియ్యనగునని నమ్మరాదు

గీ॥ ఎప్పుడెయ్యదిచేసిన నెసగునప్డు । తగును గావింపగాదేని తప్పినడుచు
అనిపలుకు॥ 37

సీ॥ ఈడిగాతని సారె యాడింప బూన్చిన । గల్లు బుడ్లను వాని కడను విడుచు
అంకులాడికిని బేటంటంబు సెప్పిన । గోర చూపుల మగవారి దనుపు
కొంటె బాతాఖాని గొప్ప కొల్వున నుంప । ఏలినవాని సొమ్మింట జేర్చు
గొట్టె కాపరి గొల్ల గొడ్డు కాపరి జేయ । పాలు పిండుచు గాలు పట్టి యెత్తు

గీ॥ ఎద్ది యెవ్వడు పనుపడు నద్ది సేయు । నొద్ది కగునొండు సేయంగ నోర్వడెందు
అనిపలుక॥ 38

సీ॥ కన్నముల్వెచు దొంగలకు బక్కాదగా । కోరు పంచాయతీదారు సుమ్ము
తెగమండి పడు నగ్గి దేవరకును మంట । గాలి దేవర చెలికాడు సుమ్ము
మాల మాదిగ తందనాల జాత్రకు బంబ । దాసరిమేటి సర్దారు సుమ్ము
మగువ నేడ్పించెడి మగనికి గయ్యాళి । గట్టువాయగు తల్లి పట్టు సుమ్ము

గీ॥ కీడు సలిపెడి వారికి గీడు సలుపు । వారలేతోడు మరి లాతివారు కారు
అనిపలుక॥ 39

సీ॥ ప్రాతి పెట్టిన సొమ్ము వయికి లాగినగాని । మారదు బంగారు మాడలయిన
కడుపులో దెవుబు నేర్పడగ జాటినగాని । కుదరనేరదు రాచ కొమరుడయిన
గాదెలో సరకు లంగడిని బెట్టినగాని । మనవారు కొనరెంత మంచిదయిన
మొదవు చంటను బాలు ప్రిదికి దీసినగాని । పనిజేయదది యెట్టి పాడిదైన

గీ॥ నలుగు రెఱిగిన వానికే చెలువమెందు ; జాటుగా నున్నవానికి దీటులేమ
అనిపలుకు॥ 40

సీ॥ మెఱుగు లేనంతనె మెఱుగైన బంగారు । కంచుకంటెను గ్రించు గాదు సుమ్ము
మెదుకు లేనంతనే మేలైన బాపండు । కాపు కంటెను లోపుగాదు సుమ్ము
కైపు లేనంతనే కడు తావి జవ్వాజి । కాచుకంటెను నీచుగాదు సుమ్ము
కడు పీగ నంతనే కమ్మని కొత్తిమెర । గాదకంటెను బీదగాదు సుమ్ము

గీ॥ విలువ వంగడమునుబట్టి కలుగుగాని । అందముల చందముల బట్టి పొందబోదు
అనిపలుకు॥ 41

సీ॥ తేలు కుట్టినవాని మేలైన పల్లకి । మీద నెక్కించిన బాధలేదె
పంచి బోయినవాని నంచ తెక్కల పాన్పు । పై బండ బెట్టిన బాధలేదె
ముక్కు గత్తిని గోసి ముద్దరాల్చెక్కిళ్ళ । మీద ముద్దిడుచున్న బాధలేదె
పది మడుంగుల బర్వుపై నెత్తిపై మేడ । మీద నెక్కించిన బాధలేదె
గీ॥ కస్తి లేనప్పుడింపగు కుస్తరింపు । కస్తికల తటి మదికింపుగాదు సుమ్ము
అనిపలుకు॥ 42

సీ॥ దవసంపు మొలక నెత్రావి గూర్పనె కాని । తగునే తరిగివండ నిగురుగూర
కమ్మనావుల పాలు కాచి త్రాగనె కాని । తగునే కడవ దొల్పి తానమాడ
చదువరి మాట అచ్చుల జెల్లునే కాని । తగునె గామి ఖసాయి తగవు దీర్ప
ఇల్లాలు జాణైన నిలుదీర్పనగుగాని । తగునే ఫిరంగిల జగడమాడ
గీ॥ ఎవరినే యక్కరను గూర్తురెల్లవారు । వారి నా యక్కరను గూర్పవలయు
సుమ్ము
అనిపలుకు॥ 43

సీ॥ కుందేటికిని లేడి కొమ్ములు రెండిడ్డ । మోర యోరగ జేసి పొడువ గలదె
బోసికి దుప్పికొమ్ముల బండ్లమర్చిన । గట్టి సెనగలు కటకటనమలునె
గొడ్డు రాలికి జంక బిడ్డ నొక్కనినిడ్డ । గొనగొన పాల్చేపి కుడుప గలదె
మరుగుజ్జువానికి మల్లుగాళ్ళు కటిన । నొప్పుగా మడచి కూర్చుండ గలదె
గీ॥ తనకు లేనట్టి యందంబు దాల్చుకొన్న । దాన గలిగెడి కర్జమింతయును లేదు
అనిపలుకు॥ 44

సీ॥ ఏనుగు నెక్కగానే కాదు బలురేడు । పజల కష్టుల నెడ బాపవలయు
మేకను జంపగానే గాదు సోమాసి । బాపలతనివి దీర్పంగ వలయు
ఎగసిత కైక్కగానే కాదు తీర్పరి । అందఱి నొకటిగా నరయు వలయు
ఈటె చేపట్టగానే కాదు పోటరి । పులిమీద మార్కొని పొడువ వలయు
గీ॥ జాణనని పూనినంతనే జాణగాడు । ఏర్పడిన పని నెరవేర్చి నేర్పరియగు
అనిపలుకు॥ 45

సీ॥ తల్లి పొట్టిదియైన బిల్లదా బొడుగైన । ఆ తల్లి కాపిల్లయమ్మ గాదు
బాపండు బడుగైన గావంద గాడైన । కాపు బాపని మ్రొక్కు గాంచలేదు
కత్తి చిన్నదియైన గాయ పెద్దదియైన । కాయ కత్తిని బట్టి కోయలేదు
పుత్తడి సేరైన నిత్తడి మణుగైన । పుత్తడిత్తడి గుత్త కెత్త నగునె
గీ॥ తక్కు వొక్కవితాన దానెక్కుడైన । నిక్కమున కెప్పు దక్కువ తక్కువయగు
అనిపలుకు॥ 46

సీ॥ సానితో నిచ్చ ముచ్చటలాడు విటగాడు । గుడిసెపేటును కూడు కోడె దూడ
గొడ్డునంజుడునెత్తి కొనిపోయెడి గొడారి । పనికిమాలినదెత్తు పాకిఁదిట్టు
తగునంచు గంజాయిదమ్ముగొట్టు పిసాసి । కల్లుద్రావెడి దోసకారిదెప్ప
ఏటేటి దెవసాలకేగు బావడు పాడె । దాల్పు బావని నెగతాళిసేయు

గీ॥ తప్పుగలవారు తమతప్పులొప్పుచును । తలచి యొగ్గింత్రుదమకంటె
దప్పులాంధ్ర
అనిపలుకు॥ 47

సీ॥ వానమిక్కిలెయైన వఁదంగలారవు । వరపు మిక్కిలియైన కరవుబెడద
పొడవువానికి నెత్తిబొప్పుల పెనుబాద । పొట్టివానికి నీళ్ళపట్టుగొడవ
ఉప్పెక్కువగు దోసెపప్పుచ్చిఁ దిన గోడు । చప్పిడి దినగవాచవికినిడుమ
బడబడవాగిన వదురుబోతను దూరు । అరుదు బల్కినమూగయనెడికొదువ

గీ॥ ఎప్పటికినేని మిక్కిలి మొప్పుపొందు । తప్పదందున నొకకీడు దాపరించు
అనిపలుకు॥ 48

సీ॥ తేఁటఁబండిన పండు తియ్యగానేయుండు । వగరెక్కదే కోయ బచ్చికాయ
మఱగ దున్నినదమ్ము విరుగ బండునుసుమ్ము । కలయగట్టదు వాలగట్టినేల
మెదిగిన బియ్యము మెతుకుగమ్మదనమ్ము । చేబియ్య పోరెమ్ము సేగిసుమ్ము
ముదిరిన చింతద్రమానది చేవయెక్కును । లేతమొలకద్రవాలుఁ జేత ద్రుంప

గీ॥ పనులగడిదేరినట్టి నేర్పరునెకాక । కొరవడినవారు పూనిరా చెరుపుగల్లు
అనిపలుకు॥ 49

సీ॥ కుక్కనెక్కి సవారుగొట్టచేర్చినకోతి । గుఱ్ఱమెక్కిసవారు గొట్టగలదె
ఈళ్ళజిక్కగబట్టి వెళ్ళించునిర్పెన । తేళ్ళమందల నప్పళించగలదె
చేరునుఁగట్టగూర్చిన చిన్నదారంబు । తేరునుఁబట్టి రాదీయగలదె
ఎద్దుమీదనుకట్ట నేర్పరించినగలత । ఏనుగుపీవుత ట్టినయగలదె

గీ॥ ఏదియెంతటి కొనగూడు నెప్పుడేని । దానినంతటి కొనగూర్పదగును సుమ్ము
అనిపలుకు॥ 50

సీ॥ ప్రొద్దుబొడపంగానె పోవు జుక్కలదిటు । ప్రొద్దుగ్రుంకినవెన్క దద్దమెరయు
బడిపంతులెదుట గుఱ్ఱఁడు కాల్గదల్పడు । పంతులు చాటైన బంతులాడు
కడలిపోటైన వెన్కకు బట్టి చనునేరు । పాటైనచోజొచ్చి పారుచుండు
అత్తగారున్ననాళ్ళరవనేరదు కోడ । లాదటజూపు గయ్యాళితనము

గీ తనకుహెచ్చిన వారలెందాకనుందు। రంతదనుకఁ దనమెప్పులడగియుండు
అనిపలుకు॥ 51

సీ నెలదప్పినంతనె నిసువు పుట్టగబోదు। నిండదొమ్మిదినెల లుండవలయు
వరినాటినంతనె వడ్లురాలవు పంట। కళ్ళాలదనుకనుఁ గాయవలయు
ప్రోయినిప్పిడగానె బోనంబురాలేదు। వార్చిడించిన దాక నోర్చవలయు
ప్రమానుగొట్టంగానె మద్దెలకాలేదు। తొలచి మూసినదాక నిలువ వలయు
గీ ఎప్పుడెయ్యది కాదగు నప్పుడగును। గాని పూనినతోడనే కాదుసుమ్ము
అనిపలుకు॥ 52

సీ క్రొవ్విన జెల్లనిక్కుచు నీళ్ళమిడిసిన। గట్టుపైఁజడుఁ బెద్దగ్రద్దనోట
బోతరించినపాము పుట్టెక్కి తలయెత్త। గక్కున గడదేరు గరుడినోట
బొగరుకొన్నబొటీలు తెగిమందదాసిన। వీలు జిక్కదోడేలుబారి
గుంజబట్టిన నల్లి కోడెక్కి నిలిచిన। గాసిచెందును సొంతగాని చేత
గీ కన్నుగానక నెళవులు గదలిమిట్టి। పడినవారికి నిక్కంబు గొడవ వచ్చు
అనిపలుకు॥ 53

సీ బోనకత్తెకు దిస్టిబూదిబెట్టిననెంత। వచ్చునంతియు రాణి వాసమునకు
కడలికిఁ దియ్యనీర్కట్టి పెట్టిననెంత। వచ్చునంతియు మిన్నువాక కెన్న
ఆసహెచ్చినవాని కరువదిచ్చిననెంత। వచ్చునంతియు రాయబారికెన్న
మరుగుదొడ్డికనెత్రమన్ను బూసిననెంత। వచ్చునంతియు పాలగచ్చుగదికి
గీ॥ మొద్దునెప్పుడు తప్పులు దిద్దలేము। తప్పులెరుగనివాని దిద్దంగనేల
అనిపలుకు ॥ 54

సీ॥ వేసాలపేఁడికి మీసాలమర్చిన। మూతిబిగియఁబట్టి మొత్తుకొనును
గమిడి బ్రెకు గుడ్డ గంగడోల్కట్టిన। చీదరించుకపట్టిచించి వైచు
కోడితోకకు నొక్క కుంచెగట్టించిన। నెగయనేఁకనేల బొగిలిపడును
తుట్టెపుర్వునకొక్క ప్రోలుపడగ బెట్ట। దలయెత్తనేరక దన్నుకొనును
గీ॥ ఒకరి వలెనుండవలెనని యొకటిసేయ। నకట నదియెక్క పెనుబాదయగును
సుమ్ము
అనిపలుకు॥ 55

సీ॥ వరి వెన్ను విడిచి కొబ్బరికాయ కాసించు । చిలుకేమిదిను ముక్కు చెడుటగాక
గాద బోవిడిచి దిగ్గన నగ్గిపై బడు । మిడుతేమి దినుమంట బడుటకాక
బుట్ట గింజలుమాని బోనులో బడు పంది । కొక్కేమిదిను లోన జిక్కుగాక
చిటి చేపలను మాని యెర పుర్వునకు బోవు । మీనేమిదిను ద్రవయ్యలౌను గాక
గీ॥ తినుచున్నది విడిచి యింకనొక పెద్ద । తిండి కాసించు బోవునతండు చెడును
అనివలుకు॥ 56

సీ॥ బోసి కుక్కకు దొడ్డ ముఁడుసెమ్ము దొరికిన । గొరుకనేరదు పాసి యుఱకలేదు
ముసలాతనికి నొక్క ముద్దరాల్దొరికిన । కూడ నేరదు పొత్తు వీడలేదు
తిమ్మన చేనొక్క తెంకాయ దొరికిన । కొట్టలేదు విడిచి పెట్టలేదు
కచ్చసానికి బాట కచ్చేరి దొరికిన । పాడనులేదు మాటాడలేదు
గీ॥ తినఁ గలిగఁనట్టి వారికి దియ్యగూర । లేనివారికి విడువంగలేని యేడ్పు
అనివలుకు॥ 57

సీ॥ తన యింటి దివ్వె చేతను బట్ట గాలదే । తనయాలు పడచిన దప్పుగాదె
తాను దీర్పరియైన దగపేద పచ్చునే । తాను ద్రావిన కల్లు పానకంబె
తన కోడి వెన్కదిసిన గెల్పు గల్గునే । తనమేని కంపు నెత్తావి యగునె
తన వెంద్రుకలు గట్ట దంబుర మ్రోగునే । తా బెట్టుకొను పట్టు తప్పనగునె
గీ॥ ఎన్నటికినైన పెరలయుందేది యెగ్గు తనకు దానిన యెగ్గుగా దలపవలయు
అనివలుకు॥ 58

సీ॥ పొరుగువారికి మేలు పొందరాదంటివా । ఇరుగు వారికి నీవ పొరుగువాడు
ఇరుగు వారికి మేలు హెచ్చరాదంటివా।పొరుగువారికి నీవ యిరుగువాడు
ఇరుగు బొరుగును మేలెనయరాదంటివా।యిరుగు బొర్గునకీవ యిరుగుబొరుగు
ఇరుగు బొరుగు నీవు నెనయ రాదంటివా । ఇంక నెవ్వరికి మేలెనయవచ్చు
గీ॥ ఎల్లరకు మేలుగోరుట చెల్లు గాని । తనకు మేల్పెరలకు గీడు దలపరాదు
అనివలుకు॥ 59

సీ॥ తాత గట్టిన నూయి తప్పదెన్నటికని । యుప్పు నీళ్ళను ద్రావు మొప్పెగలడె
పెద్దలందరుగూడి పెండ్లి చేసి రటంచు । జెడిపె బెండ్లామును జెందగలడె
కట్టుబోతులు వాడ గలరు పెక్కండ్రని । వలికి బెండిలిసేయువాడు గలడె
బాపల దీవనల్ బమ్మ దీవనలని । తన యాలి నెరవిచ్చు చెనటి గలడె
గీ॥ కాన రానట్టి యొక బల్మికలదటంచు । కనులకును దోచు గీడెవు ర్కొనగలండె
అనివలుకు॥ 60

సీ॥ ఎలుకలల్లరిచేసి చెలరేగినంతనే । పెణక నూరున నిప్పు బెట్టునెవడు
పంట కాలువ లోతుబారె దాటుట కంచు । కట్టెల్కతో నెండగట్టు నెవడు
జలుబు చేసిన జీద జాలనటంచును । ముక్కు గోసికొనెడి మొప్పెయెవడు
పసి పాపలకు జంటి పాలు చాలవటంచు । మేలైన యాలిబోద్దోలు నెవడు
గీ॥ కొద్ది జబ్బొండు గలదని గొప్పదాని । మొదలు చెడ గొట్టుకొనువాడు మొదలె చెడును
అనిపలుక॥ 61

సీ॥ పాలు మంచివి యైన బాసెంబు మంచిది । గాలి మంచిదియైన గాఱునుంచి
వోగు మంచిదియైన బుట్టంబు మంచిది । వొదుగు మంచిదియైన మొదవుమంచి
పసిడి మంచిదియైన బట్టడ మంచిది । నీరు మంచిదియైన నేరు మంచి
మాట మంచిదియైన మరియాద మంచిది । యీటె మంచిదియైన బోటుమంచి
గీ॥ మంచిగోరిన వాడెప్డు మంచిదైన । పని యొనర్పక యూఱ కేప్పడదు మంచి
అనిపలును॥ 62

సీ। తన కొంప దక్క నందరి కొంప లురలంగ । చెడుగు మానిసికోరు జిల్లి పిడుగు
తన పైరు తడిసి యందరి పైరు లెండంగ । చెంటి వాడాసించు జెముడు మబ్బు
తన యింటనుండి యందరి యింట లేకుండ । తుంటరి తలపెట్టు గుంటి లచ్చి
తనమేలె చూచి యందరి మేల్కనక యుండ । కొంటె యారయు మెల్లకంటి వేల్పు
గీ॥ ఎల్లరకు మేలుగోరుట చెల్లుగాని । తనకె చాపలెననుకొన్న దరమె పడయ
అనిపలుకు॥ 63

సీ॥ కప్పగంబము చేరి కౌగలించిన గూట । ములు లేనిపే బిడ్డ కలుగబోదు
గాము గంగకుమీదు గట్టినంతనె తిండి । తినకున్న నాకలి తీరబోదు
పడమటి దెసనుండి బల్లి పల్కంగానె । దొర జూడనిదె కొల్వు దొరకబోదు
చందురుండును బ్రొద్దు చాలి యుండంగానె । పడుచునాడిక పెండ్లి నడవబోదు
గీ॥ సామిగొల్చిన సగినము ల్పెక్కనైన । తనదు పూనిక లేందే పనులు గావు
అనిపలుక॥ 64

సీ॥ పాలు పిండెడి గొల్లవాని జూడంగానె । వంచడిల్లదె మంచి పాడి మొదవు
కాసు విడుచు నీటుకాని జూడంగానె । కన్నులార్పదె వెలవన్నెకత్తె
మేసి వచ్చిన తల్లి మేక జూడంగానె । చిట్టాడికూనవే చిఱుత బొదులు
మదికి నింపగు చందమామ జూడంగానె । పొంగాలదే మిన్ను ముట్టి కడలి
గీ॥ తనకు మేల్చేయు వారలి గనిన నొక్క డుబ్బి చెలరేగనట్లుగా కున్నలేదు
అనిపలుకు॥ 65

సీ॥ మొలక పాటున నడ్డిమలచి కట్టినగాని । తడబొంగు పల్లకి దండె గాదు
లేత పాటున జివ్విపాత్ర గట్టినగాని । మంద చక్కని యంటు మావి కాదు
దూడ పాటున ద్రిప్పియాడ నేర్పినగాని । ఎద్దు వన్నిన గంగిరెద్దు కాదు
నారు పాటున దీసి నాటి పెంచిన గాని । దుక్కి మూసిన వరి దుబ్బుగాదు
గీ॥ పాటుపడి నేర్వవలె జిన్ననాటనుండి । కాని యెడ నెందునను జాణగాడు సుమ్మి
అనిపలుకు॥ 66

సీ॥ కాళ్ళు బోయినవాడు కాళ్ళకై తిరుపతి । గట్టెక్క బోయిన గదలుటెట్లు
కనులు బోయిన వాడు కనులకై తాగిండ । జోతి జూడగ బోవ జూచుటెట్లు
చెవులు బోయినవాడు చెవులకై సద్దులు । వినగబోయిన జేరి వినుట యెట్లు
మాట బోయినవాడు మాటకై మంతరాల్ । చదువబోయిన బట్టి చదువటెట్లు
గీ॥ కానరానట్టి మేలొండు కలదటంచు । కాని పనిసేయుగా సమకట్టదగదు
అనిపలుకు ॥ 67

సీ॥ పట్టుజాలము నీళ్ళుపాలలో గలసిన । తెలియమే పెరుగులో గలసినపుడు
కనలేము కపురంబు గాలితో గలసిన । నెరుగమే దివ్వెతో బెరసినపుడు
పొడ కట్టలేము పుప్పొడి నేల గలసిన । కానమే పూవుతో గలసినపుడు
ఎరుగలేము కనాడ దబారు గలసిన । చీలదే పూరితో జేరినపుడు
గీ॥ ఒక్కదొక్కని గలసిన జక్కనదుకు । నతడె వేరొండు గలసిన నదుకడెపుడు
అనిపలుకు॥ 68

సీ॥ పొట్ట కాయుకు రాయి గట్టుట తిన్నగా । బెరుగుటకే కాని విరుగ గాదు
పసిడిరేకులకుప్పి ము సరి కాల్చుటవన్నె । పెరుగుటకే కాని తరుగ గాదు
చదివెడి వానికి జబుకు దెబ్బలు బుద్ధి । వచ్చుటకేకాని నొచ్చగాదు
జక్కి పిల్లకు గాళ్ళు నొక్కుట జక్కగా । జరుగుటకే కాని విరుగ గాదు
గీ॥ తొలుత నొక్కింత బాదగా దోచియున్న । మంచికై చేయు పనిని మన్నించవలయు
అనిపలుకు॥ 69

సీ॥ జొన్నకూటిని దిన్నయున్న కండెము లావె। సన్న బియ్యము దిన్నయున్న బలిమి
దసు మస్తుగు జమీదారాస కెక్కుడే । నాటి బువ్వడగు సన్నాసియాప
నడుము గట్టిక బోయి నడకకు మిక్కిలే । యందలంబెక్కిన యతని పరుగు
పుట్టు వడుగు సేయునట్టి పాటున కంటె। పలువు రాండ్రగు గేస్తు సలుపుపాటు
గీ॥ మంచి చెడ్డల కానవాళ్లెంచి చూడ । కలిమి పేదరికంబులు గావు సుమ్ము
అనిపలుకు॥ 70

పి॥ చేదస్తమున నేళ్ళు చెల్లిన బాపండు । పెద్ద చెర్వున జల్లు బేడనీళ్ళు
కలవాడనని కన్ను గానని మతకరి । నెదురైన బాపని జదియఁగొట్టు
కడుపు గట్టుక మూట గట్టు పిసినిగొట్టు । గవ్వబోయిన పూట బువ్వమాను
మరులెక్కి యొడలు తిమ్మిరిగొన్న తుంటరి । వరుసవావుల బెద్దవాక గలుపు
గీ॥ మంచి చెడ్డల నరయక మదికి దోచి । నట్టి యొకపట్టు బట్టుట చెట్ట సుమ్ము
అనిపలుకు॥ 71

సీ॥ నారు బోసినవాడు నీరు దా జల్లడే । బఱ్ఱె దెచ్చినవాడు పఱుపు దేడె
చెలమ ద్రవ్వినవాడు చేమ ద్రాడుంచడే । యెడ్లను గొన్నవాడేరు గొనడె
గుడిసె గట్టినవాడు తడక దాగట్టడే । పిల్ల బెంచినవాడు పెట్టగొనడె
ఊరు గాయిడెడివాడుప్పు దాబడయడె । జిగిజక్కి కొనువాడు జీనుగొనడె
గీ॥ గొప్పలగు నట్టివాని గైకోలు సేసి కొదువ సేయునె వలసిన కొంచెములను
అనిపలుకు॥ 72

సీ॥ గచ్చాకు పుచ్చాకు కలిపి నూరినయుండ । మంచి మందై తెగుల్మాన్ప జాలు
చెడు చెట్టు వడు చెట్టుచేరి క్రమ్మిన పట్టు । అడవి మెకలప లేపడుల దీర్చు
చిరుగవ్వ మరుగవ్వ చేర్చిపెట్టిన ప్రోగు । కూరాకు లేపట్టి కొఱత దీర్చు
తడచువ్వ మడచువ్వ తడకగా గట్టిన । గుక్క గుడిసె దూరు కొదువ దీర్చు
గీ॥ వలు దినుసులందు నది కొంచెపాటిదైన । నక్కఱకురాని దొక్కటియైనలేదు
అనిపలుకు॥ 73

సీ॥ నెఱసిన ముసలమ్మ నెఱులు జవ్వనమున । దుమ్మెద ఱెక్కల తోటిసాటి
ఊడికి ముద్దైన గుమ్మడిపండు మున్నుపా । దుననున్నపుడు కుండతోటి సాటి
చిలికి గుల్లైవంట చెఱకు జేసిన చేవ । తొలుత మ్రాకుననుక్కు తోడిసాటి
వగిలి పెంకై నేలబడిన చిళ్ళప నంటి । పాటున జట్రాతితోటి సాటి
గీ కలిమి బలుములు సతములు కావుసుమ్ము । కాఱుమాఱిన కొంఁదిని మాఱుమందు
అనిపలుక॥ 74

సీ॥ పెద్దకెంపొక్కటి పెంటలో దొరికిన । విలువ తగ్గదు దానివెలుగు పోదు
కమ్మ గుమ్మడిపండు కంచెలో కాసిన । చక్కదనముఁబోదు చవియుఁబోదు
మల్లెపూవులు మాలపల్లెలో పూసిన । ఠీవితగ్గదు కమ్మతావిబోదు
గొప్ప నెమలిగ్రుడ్డు కోడి దా పొదిగిన । చిన్నె మాఱదు కుంచె వన్నెబోదు
గీ॥ వాసిగల వంగసము గలవాని కెపుడు । చోటు మాఱిన మాఱునే సొంపు బెంపు
అనిపలుకు॥ 75

సీ॥ అచ్చి యచ్చులకెక్కనని బుచ్చి పెండ్లాడ । బుచ్చి మిండలవెంట బోవమరుగు
తోటాకు పసరంచు దోసకాయను తిన్న । దోసకాయది జబ్బుచేసి విడుచు
కోడూరు బురగని మేడూరు బోయిన । మేడూరిలోజాస్తి మెట్టశిస్తు
జక్కిదాణాకోతి స్వారెక్క పూనిన । బోయి బతెముల కే పోవుగడన
గీ॥ కొంచెమిబ్బంది కలదని క్రొత్తబూని । ప్రాత విడిచిననది దాని తాతయగును
అనిపలుకు ॥ 76

సీ॥ మాఋజాలక నేల మంటిలో బ్రాతిన । రూక కంటెను బుచ్చుపోక హెచ్చు
కట్టజాలక మూలబెట్టెలో దాచిన । చీరకంటెను గోగు నారబాగు
అన్నంబు పున్నెంబు సరయజాలక పెంచు । మేనుకంటెను ద్రోలు జీనుమేలు
మోహరించిన జోదుమూకజూచిన బారు । రౌతు కంటెను దున్నపోతు మిన్న
గీ॥ కలిగి యున్నది నలుగురు గాంచి మెచ్చ।నక్కఱకురాని దున్న లేనట్టె సుమ్ము
అనిపలుకు॥ 77

సీ। కఱచిన వేపి కాల్గఱచు వాడుండునే । కాక ఱాకును దబ్బు గట్టుగాక
దోచిన దొంగ యిల్దోచు వాడుండునే । అచ్చులో ఫిర్యాదు దెచ్చుగాక
కుట్టిన తేల్కొండి కుట్టు వాడుండునే । గచ్చగందము రాచి కాచుగాక
పట్టిన దెయ్యంబు బట్టు వాడుండునే । గాలి బూదిదియాన గట్టుగాక
గీ॥ చెడుగు చేసినపని జేయు జెరుపుబోదు । చేయవలసిన పని జేయు జెందుమేలు
అనిపలుకు॥ 78

సీ॥ కొమ్ముకోతిని నెరుంగుదునన్నవాడు రెం । డన్న నేమవి పదాఱన్న నేమి
తనతల్లి గొడ్డురాలని వాడది పెద్ద । దన్ననే మైదేండ్ల దన్ననేమి
పనస పూచెనని చెప్పినవాడు వేరున । నన్ననే మాకుల నన్ననేమి
యినుము బంగరు జేతునని వాడబగాంచి । యున్న నేమది కాచ కన్ననేమి
గీ॥ దబ్బరల బన్నుగడ సేయు ధగిడి కొడుకు । దొక్కదబ్బర చాలదే తక్కు విడువ
అనిపలుకు॥ 79

సీ॥ ఏగాని సొఱ బుఱ్ఱ కాగానె రచ్చల। గాఱ బాడగవీణె కాయగాదె
అడవిలో బెరిగినదై నంతనే మద్ది । కొయ్య రాగద్దియు కోళ్ళుగాదె
యడుసులో బెరిగిన యంతనే నెత్తమ్మి । దేవేరికెంగేల దివియరాదె
పులిమేయు మెకముతోకలనున్న సీవిరి । రాయల వింజామరమ్ముగాదె
గీ॥ మొదల దానెంత కొలదియై యొదవి యున్న । నక్కరకువచ్చుపనిబట్టి
యెక్కుడగును
అనిపలుకు॥ 80

సీ॥ తోడుపాటున కెద్దు దున్నుకోనిచ్చిన । మొగము మాడుపుకాపు మట్టె జూచు
పున్నెంబునకు గాపు పుట్టెడాళ్ళిచ్చిన । ఆసదీరని బాపడడ్డ జూచు
కనికరానకు సత్త గారెబూరెలు బెట్ట । కొంటె కోడలు పుట్టినింటి కంపు
పరువుకై కోడలుపడి యూడిగము సేయ । గట్టువాయత్త కాళ్ళడుగు మనను

గీ॥ తనివిగల వారికిని జేయుపనులు సెల్లు । తనివి లేనట్టివారికి దగదు సేయ
అనిపలుకు॥ 81

సీ॥ రాని కన్నడబాస పూని మాటాడబో । ఖేకు జెప్పగబోయి సాక జెప్పు
తెలియని వాని మద్దెంగొట్ట బెట్టిన । నంటుబోనము కుదినదికి మొత్తు
అలవాటులేని సాములు సేయుజని గత్తి । మొనచేత బట్టుక మొదల బొడుచు
ఎరుగనివాడు తానేరు బన్నగబోయి । దుంపకాడిని వై చితుదనుదున్ను

గీ॥ అబ్బెసములేని పనులు సేయంగరాదు । చేసెనేనియు దప్పులు సేయుకున్నె
అనిపలుకు॥ 8

సీ॥ వనస వంకరయైన దొనలు పుల్లనగావు । చెరుకు వంకరయైన జేదుగాదు
యేళ్ళు వంకరయైన నీళ్ళు కారెక్కవు । మెరుపు వంకరయైన మెరుగు బోదు
మది వంకరైన జాములు బొల్లుగాబోవు । పూవు వంకరయైన దావిబోదు
కుడుము వంకరయైన గడుపులో నొచ్చదు । వెండి వంకరయైన విలువ చెడదు

గీ॥ వంకరలకేమి గొనమె కావలయుగాక । యెంచి చూచిన వంకర యెందులేదు
అనిపలుకు॥ 83

సీ॥ కాపులందరు గూడి గంగజాతర జేయ । దొలగునే సివమాడు తొత్తుకొలువు
వదుగు రూరనులంచ వంచాలు బెట్టంగ । తప్పునేచాటు చండాల బోటు
సాటివారలు వెట్టివాకిరి కొడబడ్డ । దీరునే వినక సర్కారుహుకుము
వాడలో వారెల్ల వలస బోయిననెట్టు । లెత్తిపోవున బుట్ట నెత్తిబెట్ట

గీ॥ నలుగురేగిన దారినే నడువు మంద్రు । మంచిదో కాదొయది యేరు నెంచలేరు
అనిపలుకు॥ 84

సీ॥ కల్లందరికి నొక్కకంపె కొట్టునుగాని । కంపు త్రావెడివాని కింపుసుమ్ము
వల్లమందెన్న సందరికి జేదేకాని । మందు మ్రింగెడివాడు మానలేడు
గంజాయి యేరికి గైపెక్కటియె కాని । కయిపు గొట్టెడువాని గలచలేదు.
చెడిపె కొందెరికి జెరపు తెచ్చును గాని । చెడిపె నుంచినవాడు విడువలేడు

గీ॥ చెడ్డచెడ్డయె మంచిమంచియె దలంప । వానియందిచ్చ యలవాటువలన బెరుగు
అనిపలుకు॥ 85

సీ॥ నల్లి కోసరము మంచంబు దెబ్బలపడు । కురుపుకోసము ప్రోలుగోయబడును
పగవానికయికోట బురుజు గొట్టగబడు । బొమ్మిలకయి చెర్వు కలచబడును
పొడపామునకు బెద్దపొదలు గొట్టంబడు । కడ్డిజీరకు బైడి కరుగబడును
చెదలపుట్టకుగోడ జదియగొట్టగబడు । మురికికై బుట్టంబు మొత్తబడును
గీ॥ చెడుగుతోబొత్తుతప్పక చెరుపెతెచ్చు । మంచితనమునదామెంతమించియున్న
అనిపలుకు॥ 86

సీ॥ చినుకుగారనిమబ్బు చెరగులన్నియుగమ్ము । పూతబూయనిమావి పొలము నిండు
దారబిండనిబఱ్ఱె తవుడు తట్టెడుమేయు।కొండ్రదున్నని దున్న కొమ్ముపొడుగు
వలపులేని వెలంది నగలు వడ్డికి బారు । ఏలలేనిమగని బాళిమెండు
తెగులుదాకినలంజె మొగముమిసిమి హెచ్చు।కొలము తక్కువరాయితళుకులెస్స
గీ॥ చెట్టవారికిగలయట్టి మిట్టిపాటు । మంచివారికి గానరాదెంచిచూడ
అనిపలుకు॥ 87

సీ॥ స్వారెక్కు సన్యాసి సానినుంచిన నేమి । తొడగు లంగీలను దొడిగెనేమి
జందెమూడ్చిన గేస్తు సారదాగిననేమి । తెల్లుల్లి నీరుల్లి దిన్ననేమి
చెడినబమ్మాసారి సిగను బెంచిననేమి । మొల్లలు మల్లెలు ముడిచెనేమి
తగవిలేని తపసి దాడిగొట్టిననేమి । పులుల నెలుంగుల బొడిచెనేమి
గీ॥ చెడ్డపని యొక్కటేచాలు జెరుపునకును । గడను పనులెల్ల దానికెక్కుడులుగావు
అనిపలుకు॥ 88

సీ॥ కొంచెగానికి లచ్చి కూడివచ్చినదేని । గొడుగుదేతెమ్మను నడిమిరేయి
కొంటె ముక్కళి గొప్ప కొలువులోబెట్టిన । అందలంబున మేను గందుననును
పనికిమాలిన కూళ బడిపెద్దజేసిన । జసివాండ్రదనకాళ్ళ బిసుకుమనును
చెలువెరుంగని మోట సింగారమబ్బిన సరదాళ్ళజమురు నత్తరువునగరు
గీ॥ అలతికిని గొప్పతన మొక్కటబ్బెనేని । అదరిపాటక్కరకుమాలినంతజూపు
అనిపలుకు॥ 89

సీ॥ గుడిబట్టి దిగ్రమింగు గొప్పదెయ్యానకు । గుడితలుపెన్నసప్పడముగాదె
కడలిదోయిట బట్టు గండ్రడదేపరకెల్ల । చెరువులు నెగయు తుంపురులుగావె
పెద్దకొండలబట్టి పెకలించు దిట్టకు । చరియులందరి రాలు మొరముగాదె
గొప్పయోడలను లోగొని కొట్టుమీలకు । చలపతెప్పలు జంతికలునుగావె
గీ॥ అలవిగానట్టిపని సేయువలతులకును । కొలదిపని యొకపని యని తలరాదుచ
అనిపలుకు॥ 90

సీ॥ మోట నాల్గింగిలీష్ముక్కలునేర్చి ఫూల్ ।గూసు నాన్సెన్సుయూగో వెయుననుు
అంతియైదారూళ్ళ కమలుదారీచేసి । ఖబరుదార్ బాత్ కరోకన్పడకదను
మొద్దొక పల్లెకు మున్సఫీ సేయుచు । గాడ్దెకొడుక పన్ను కట్టుమనును
చండి యొక్కముఁతాకు సముతుదారాయెనా । కొంటెబడకరయితుగొట్టుమనును
గీ॥ చదువు చదివిన హోదాలు చక్కబడిన । నోటిపట్టము గలవారికేటిపోటి
అనిపలుకు॥ 91

సీ. ముఁషిఁడికాయనుగాకి ముఁట్టకుండగగుడ్డ । కట్టకట్టిననేమి కలుగునందు
పిల్లకాకిని గూటబెట్టియోరెముఁబెట్టి । యఁక్కక్కయననేమి యఁబ్బనందు
బొట్టెలునకుఁ వాగె బెట్టిగట్టిగ బట్టి । కదనునేర్పిననెమి యొదవునందు
పడుపుబానిస తొత్తు మెడను బంగరు తాలి । బొట్టు ట్టిననేమి బొసగునందు
గీ॥ తగనివారల నొక మంచి దారిబెట్ట । గలుగు కర్జంబొకింతైన గానరాదు
అనిపలుకు॥ 92

సీ॥ వ్రాతకరణమెప్డు వ్రాయుచుగూర్చుండ । మేతకర్ణముదిన రైతుసొమ్ము
మంతరాల్చెప్పుచు మల్లుబొట్లుండగ ।నేగని దిగమ్రింగు నెల్లుబొట్లు
కూచమ్మకుండలో గూర్చిబెట్టుచునుండ । మాచమ్మతాజేరి మాయఁజేయు
కంపునోరగుమామ గడియించుచుండగా । మంచినోరల్లుడు మట్టపరచు
గీ॥ పాటుపడువారలొక్కరపాటువలన । కడుపునిండించుకోన చుండ్రుఁకడమవారు
అనిపలుకు॥ 93

సీ॥ తాడిక్రిందను బాలు ద్రావినప్పటికేని । కల్లుద్రావినవానిగా దలంత్రు
వలికి లోసున్నంపు బట్టి బెట్టిననేమి । పీనుంగు కాదుగా బేరుకొంద్రు
మరుగుదొడ్డికి జాటుమాటాడబోయిన । రెండువ్రేళ్ళకు నయియుండు నంద్రు
సానియింటికి సందెజాము బోచిళ్ళకు । బోయిన దగులాట మాయెనంద్రు
గీ॥ కానిచోట సలపు మంచి కర్జమేని । కాని పనిగా దలంపక మానరెందు
అనిపలుకు॥ 94

సీ॥ అలిగెజాండరు చాల బలిమి వాడంటిమా । గుజిని మామూదెంత గొప్పవాడు
గుజిని మామూదెంత గొప్పవా డంటిమా । ఔరంగజీబెంత పేరివాడు
ఔరంగజీబెంత పేరివాడంటిమా । ఫ్రాంసు బుస్సీ యెంతపనియొనర్చె
ఫ్రాంసుబుస్సీ యెంతపనివాడటంటిమా । యిఁగిరిజలను క్లయివెంతవాడు
గీ॥ కలిమిగలవారు పెక్కంద్రుకలరుపుడమి ।నొకరనిన వారికంటె మరొకరుగలరు
అనిపలుకు॥ 95

సీ|| తెలియునే యీనేల తిరుగున ంచైరోపి |యనుల గొబర్ని కసునకుమున్ను
ఒకదానినొకటి యీడ్చుకొనుబోడిమియున్న|దనిచదివిరెన్యూటనునకుమున్ను
ఎరుగుదురే తపాల్ మెరుగు వేగిరముస| నడచునంచును హారాటునకునుమున్ను
కనుగొనిరే త్రెడ్డుగాలి లేకనెయోడ | చనునంచు జేమ్సువాటునకు మున్ను
గీ|| తెలిసినది తక్కలేదని తలంచ... | క్రొత్తలింకను దెలియగా గోరవలయు
అనిపలుకు|| 96

నిండియున్న వనంటి నిలిచితాలిమియుండ | వెలితికుండ తొళుక్కు తొళుకు మనదె
అన్ని బెట్టినవిస్త రణగి మణగి యుండ | నేమిబెట్టనివిస్తరె గిరిపడును
తెలివి నిండినవారు ధీష్టులై యొప్పంగ | మిడిమిడ చదువరుల్సాడి యెధిస్లు
గవరనర్ జనరలు కరుచిచ్చి పనిగొన్న | విల్లేజి మునసపు వెట్టిగొనును
గీ|| ఎక్కుడగు గొంచెగాంచ్రకే యెగిరిపాటు|అణగియుందురు నెరజాణలైనవారు
అనిపలుకు|| 97

సీ|| గెలుపుసాలిది మంచిగెలుపు నిచ్చుచునుండ | వానకారది యద్దువచ్చునొక్కొ
మింటినెల కడింది మేలె సేయుచునుండ | వన్నెతగ్గెడనాళ్ళ వాసిచెడునె
వడగడాల్చేడి రోజు వట్టిమేల్సేయగా | పుడమిబుట్టిన యొక్కడడచగలడె
జేజేలవెజ్జులు చేర ప్రోచుచునుండ | చెలగిన తేలేమిసేయుగలదు
గీ|| మొత్తమునమంచిదాదలయెత్తియుండ |చిన్నిదానకులుపడియేమిసేయగలవు
అనిపలుకు|| 98

సీ|| విక్టోరియారాణి వెలసి యేలుటబట్టి యిండియా పొందిక యెక్కువాయె
పండ్లతోటలు దొడ్డవంటపైరుల బట్టి | మద్రాసు ప్రెసిడెన్సి మంచిదాయె
తియ్యజక్కెర వంటి తెలుగునుబట్టి గో | దావరి డిస్ట్రిక్టు ఠీవిగాంచె
మేలైన పనితివాచీల నేతనుబట్టి | యేలూరు పెద్దపేరెక్కనాయె
గీ|| యేదయిన నొక్కవిన్నాణ మెనయుకున్న | నెవ్వడేనియు నెన్నికకెక్కలేడు
అనిపలుకు|| 99

సీ|| గెలుపిండియానాడ గెలుపింగిలీష్ మాట | గెలుపువేలుపుబాస గెలుపుతెలుగు
గెలుపుస్టీమరులార గెలుపు రైల్రోడ్లార | గెలుపు హైస్కూళ్ళార గెలుపుసైన్స
గెలుపుకాలువలార గెలుపు సోడ్డెపుటాన | కట్టలారా టెలిగ్రాపులార
గెలుపుడార్విన్థీరిగెలుపు థియాసఫి | గెలుపునేషనలు కాంగ్రెస్సనీకు
గీ|| గెలుపు విక్టోరియారాణి గెలుపు గెలుపు | గెలుపు గెలుపనిపలుకుటె గెలుపుమనకు
అనిపలుకు|| 100

చక్కట్ల దండ ముగిసెను

చక్ర్ణట దండ

ఈ గ్రంథమునందు 98 సీసమువలన కవిగ్రంథ సమాప్తి నొందించిన కాలము తెలియును. 99వ సీసము వలన గ్రామము తెలియును. 88వ సీసము రెండర్థములు కలదిగా నున్నది. మొదటి యర్థము వలన నీతియు రెండవ యర్థము వలన కవి గ్రంథసమాప్తి జేసిన కాలమును దెలియును.

కావున నిట్టి రెండర్థములు నందరికి సులభముగా తెలియు కొఱకు ఈ దిగువ నా యర్థములు వివరింప బడినవి.

నీతినిఁ దెలుపు నర్థము	కవి గ్రంథసమాప్తిజేసిన కాలమునుఁ దెలుపునర్థము
గెలుపుసాలు-జయకరమగుసంవత్సరము	గెలుపుసాలు - జయవత్సరము
వానకారు-వానలుగురియుకాలము	వానకారు - వర్షాకాలము
మింటినెల-అకాశమునందలి చంద్రుడు	మింటినెల - నభోమాసము అనగా శ్రావణమాసము
వన్నెతగ్గెడినాళ్ళ-కళలు క్షీణించు దినములయందు	వన్నెతగ్గెడినాళ్ళ-బహుళపక్షమందు
పడగదాల్పెడిరోజు - ధ్వజమెత్తు దినము మంగళకరదినము	పడగదాల్పెడిరోజు - సర్పతిథి అనగా పంచమి
పుడమిబుట్టినయొక్కడు-భూమియందు బుట్టిన యొకానొకడు	పుడమిబుట్టినయొక్కడు-భూమియందు బుట్టినకుజుడుఅనగా మంగళవారము
జేజేల వెజ్జులు - దేవతావైద్యులు	జేజేలవెజ్జులు - అశ్వనీనక్షత్రము
చెలఁగినతేలు - చెలరేగిన వృశ్చికము	చెలఁగినతేలు- వృశ్చికరాశి అనగా ఆనాడు మూఁడుగంటలకు